మంత్రి నిమ్మలను కలిసిన జెడ్పి చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఏలూరు సిటీ : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివరణాత్మకంగా చర్చించేందుకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై మంత్రి కీలక సూచనలు చేశారు. జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులు, చెరువుల పునరుద్ధరణ, గ్రామీణ మౌలిక సదుపాయాల విస్తరణపై చర్చించారు. రైతులకు తగినంత నీటి సరఫరా అందించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. మండలాల వారీగా జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షిస్తూ, అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఒ ఎం.శ్రీహరి, పనుల విభాగం ఎఇ పివి.ప్రకాష్ పాల్గొన్నారు.

'కొల్లేరును ఆనుకుని ఉన్న గ్రామాల్లో వ్యవసాయ సాగు చేసుకుంటున్న రైతులను బతకనివ్వండి. పర్యావరణానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా వరిసాగు చేస్తున్న రైతులపై ఎందుకింత కక్ష. భూముల్లోకి వెళ్లకుండా అటవీశాఖ అధికారులు పెడుతున్న ఇబ్బందులను తొలగించండి. ఆ భూములపై వేలాది కుటుంబాలు ఆధారపడి బతుకుతున్నాయి. సాగు నిలిపివేస్తే రైతులంతా రోడ్డున పడే పరిస్థితి వస్తోంది. కొల్లేరుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దశాబ్దాల తరబడి వరి సాగు చేస్తున్నాం. ఇప్పుడెందుకు ఈ రాద్ధాంతం.' అంటూ ఉంగుటూరు నియోజకవర్గంలోని కొల్లేరు గ్రామాల రైతులు కన్నెర్ర జేశారు. గురువారం కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగడం సంచలనం రేపింది. ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు రైతులను తీసుకుని జిల్లా ఉన్నతాధికారులను కలిసి సమస్యను విన్నవించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

- రోడ్డెక్కిన కొల్లేరును ఆనుకుని ఉన్న గ్రామాల రైతులు
- వరి సాగుకు అటవీశాఖ అధికారుల ఇబ్బందులపై కన్నెర్ర
- వేల మంది సన్న, చిన్నకారు రైతులకు ఈ భూములే ఆధారం
- కలెక్టరేట్‌కు తరలొచ్చిన ఉంగుటూరు నియోజకవర్గంలోని వేల మంది రైతులు
- ఉన్నతాధికారుల వద్దకు రైతులను తీసుకెళ్లిన ఎంఎల్ఎ ధర్మరాజు

దాళ్వా సాగుపై.. హైరానా..!

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉంగుటూరు, దెందులూరు, కైకలూరు, ఉండి నియోజకవర్గాల పరిధిలో కొల్లేరు ప్రాంతం విస్తరించి ఉంది. కొల్లేరును ఆనుకుని ఉన్న గ్రామాలకు సంబంధించి ఐదో కాంటూరు పరిధిలో వేలాది ఎకరాల పట్టా భూములు, అన్‌సర్వే భూములు ఉన్నాయి. ఈ భూముల్లో దశాబ్దాల తరబడి ఆయా గ్రామాల రైతులు వరిసాగు చేసుకుంటున్నారు. ప్రకృతితో మమేకమై పక్షులతో కలిసిపోయి ఇక్కడి రైతులు ముందుకు సాగుతుంటారు. కొల్లేరు పల్లపు ప్రాంతం కావడంతో ఏడాదికి ఒక్కసారి దాళ్వాలో మాత్రమే రైతులు పంటను సాగు చేస్తారు. వర్షాకాలంలో కొల్లేరుకు వరద ఎక్కువ రావడం కారణంగా ఖరీఫ్ సాగు చేయడం సాధ్యం కాదు. అన్‌సర్వే భూములన్నీ గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులవే. ఏడాదికి వచ్చే ఒక్క పంటే ఆయా కుటుంబాలకు ఆధారం. ఆ పంట కోసం ఏడాదంతా ఎదురుచూస్తుంటారు. ముఖ్యంగా ఉంగుటూరు నియోజకవర్గంలోని నిడమర్రు, ఉంగుటూరు, భీమడోలు మండలాల్లో అత్యధిక మంది రైతులు కొల్లేరును ఆనుకుని ఉన్న పొలాల్లో వరిసాగు చేస్తుంటారు. నిడమర్రు మండలంలో పట్టాభూమి కాకుండా అన్‌సర్వే భూమి దాదాపు రెండు వేల ఎకరాలకు పైగా ఉంది. ఉంగుటూరు, భీమడోలు మండలంలోనూ అంతేస్థాయిలో కొల్లేరును ఆనుకుని ఉన్న అన్‌సర్వే భూములను రైతులు వందల సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నారు. దెందులూరు నియోజకవర్గంలోనూ పలు గ్రామాల రైతులు కొల్లేరులోని అన్‌సర్వే భూముల్లో వరిసాగు చేస్తున్న పరిస్థితి ఉంది. ఇటీవల కాలంలో అటవీశాఖ అధికారులు రైతులను తీవ్రంగా వేధిస్తున్న పరిస్థితి నెలకొంది. కొల్లేరులోని అన్‌సర్వే భూముల్లో వరిసాగు చేయడానికి వీల్లేదంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దాళ్వా సాగుకు రైతులు సన్నద్ధమై పొలాల్లోకి పనులు చేసుకోవడానికి వెళ్తుంటే అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్న పరిస్థితి. వర్షాల సమయంలో వరద ముంపును తప్పించడానికి పెదనిండ్రకొలను పరిధిలోని పందికోడుకు గండుకొట్టిన పరిస్థితి ఉంది. గండిని పూడిస్తే తప్ప పెదనిండ్రకొలను పరిధిలోని అన్‌సర్వే భూములతోపాటు, పట్టా భూముల్లోనూ వరిసాగు చేసేందుకు వీల్లేని పరిస్థితి. అటవీశాఖ అధికారులు పందికోడు గండిని పూడ్చనివ్వకుండా అడ్డుపడుతున్నారని రైతులు చెబుతున్నారు. దీంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. గురువారం ఏలూరు కలెక్టరేట్‌లో రాష్ట్ర అటవీశాఖ చీఫ్ ప్రిన్సిపల్ కన్జర్వేటర్ డాక్టర్ పివి.చలపతిరావు ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్నారని తెలిసి వేలాది మంది రైతులు కలెక్టరేట్‌కు తరలివచ్చారు. ఉంగుటూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన వేల మంది రైతులు తరలిరావడంతో ఏలూరు కలెక్టరేట్ ధర్నా సెంటర్ కిక్కిరిసిపోయింది. వ్యవసాయ సాగుకు ఇబ్బంది లేకుండా చూడాలంటూ రైతులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు గ్రామాల వారీగా రైతులను ఎంపిక చేసి అధికారుల వద్దకు తీసుకెళ్లి వినతిపత్రాలు ఇప్పించారు. రైతులకు వరిసాగుకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను కోరారు. సిఎం, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ వద్దకు సమస్యను తీసుకెళ్తానని ఎంఎల్ఎ తెలిపారు.

వ్యవసాయం ఆపేస్తే రైతులు అన్యాయమైపోతారు..

కందులపాటి సత్యనారాయణ, పెదనిండ్రకొలను సహకార సంఘం అధ్యక్షులు

పెదనిండ్రకొలనులో కొల్లేరును ఆనుకుని అన్‌సర్వే భూములతోపాటు, పట్టాభూములు రెండు వేల ఎకరాలకు పైగా ఉన్నాయి. సన్న, చిన్నకారు రైతులే ఈ భూములను సాగుచేసుకుంటున్నారు. ఇప్పుడు సాగు నిలుపుదల చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. రైతులకు వరిసాగు చేసుకునేందుకు ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

130 కుటుంబాలు రోడ్డున పడతాయి..

గొర్రెల సాంబశివరావు, అప్పారావుపేట, ఉంగుటూరు మండలం

'మా గ్రామంలో కొల్లేరును ఆనుకుని అన్‌సర్వే భూమి 110 ఎకరాలు ఉంది. 130 కుటుంబాలు ఈ భూములను కలిసి సాగుచేసుకుంటున్నాయి. ఆ భూముల్లోకి అటవీశాఖ అధికారులు రావొద్దంటున్నారు. వరిసాగు చేయడానికి ఇబ్బందులేంటో అర్థంకావడం లేదు. సాగుచేయపోతే 130 కుటుంబాలు రోడ్డున పడతాయి.

మా కుటుంబానికి ఈ భూములే ఆధారం..

కుక్కల రామలక్ష్మి, దేవరగోపవరం, నిడమర్రు మండలం

మా కుటుంబానికి నాలుగెకరాల భూమి ఉంది. ఆ భూమి మీదే ఆధార పడి జీవిస్తున్నాం. ఆ భూముల్లో వరి సాగు చేయడానికి వీల్లే దంటూ చెబుతున్న మాటలతో ఆందోళన కలుగుతోంది. సాగుకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులను కోరుతున్నాం.'

80 శాతం ఎస్‌సి, బిసి, మైనార్టీ రైతులే ఉన్నాం



చోడగరి వెంకట కృష్ణ, డి.గోపవరం

మా గ్రామంలో 250 ఎకరాల అన్‌సర్వే భూమి ఉంది. 160 మంది ఎస్‌సి, బిసి, మైనార్టీ రైతులే ఈ భూములను సాగు చేసుకుంటున్నాం. ఈ భూముల్లో సాగు నిలుపుదల చేస్తే ఆయా కుటుంబాలన్నీ రోడ్డున పడతాయి. సాగుకు ఇబ్బంది లేకుండా చూడాలి.

సాగు నిలుపుదల చేస్తే ఆర్థికంగా దెబ్బతింటాం

నిమ్మల ఏసుబాబు, అడవికొలను రైతు

మా కుటుంబానికి ఎనిమిదెకరాల అన్‌సర్వే భూమి ఉంది. ఆ భూమే మాకు ఆధారం. ఇప్పుడు సాగు చేయకుడదని చెబితే ఆర్థికంగా దెబ్బతినే పరిస్థితి ఉంటుంది. సాగుకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నాం.

కార్యక్రమంలో మాట్లాడుతున్న పివి.చలపతిరావు

కొల్లేరు అభయారణ్యం సరిహద్దులపై నివేదిక ఇవ్వాలి

రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ ప్రిన్సిపల్ కన్జర్వేటర్ చలపతిరావు

ప్రజాశక్తి - ఏలూరు

కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను గుర్తించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ ప్రిన్సిపల్ కన్జర్వేటర్ డాక్టర్ పివి.చలపతిరావు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశం హాల్లో రాష్ట్ర అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల అటవీ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో కొల్లేరు అభయారణ్యం, సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యంలో కొన్ని అంశాలపై నివేదికలు కోరిన అంశాలపై అధికారులతో చలపతిరావు సమీక్షించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను అభయారణ్యం రూపొందించినప్పుడు ఉన్న రికార్డులతో ప్రస్తుతం ఆధునిక లిడార్ సర్వే టెక్నాలజీ ద్వారా గుర్తించి నివేదికలు సమర్పించాలన్నారు. కొల్లేరు అభయారణ్య పరిధిలో జిరాయితీ, డి.ఫారం పట్టా భూముల వివరాలతోపాటు, ఇటీవల కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యంపై కొన్ని అంశాలపై నివేదికలు సమర్పించాల్సిందిగా ఆదేశించిందని తెలిపారు. వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటిపై నివేదికను వెంటనే సమర్పించాలని చలపతిరావు అధికారులను ఆదేశించారు. కొల్లేరు ప్రాంతంలో నీటి నిర్వహణకు బాధ్యత వహించే నీటిపారుదల శాఖ కొల్లేరు సరస్సు ప్రాంతం వివరణాత్మక కాంటూర్ మ్యాప్‌లను అందించాలని ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజినీర్‌ను చలపతిరావు ఆదేశించారు. ఉప్పుటేరు సరిహద్దులు గుర్తించి నివేదికలు సమర్పించాలని, దీనికారణంగా కొల్లేరు ప్రాంతంలో వరదలు నియంత్రించేందుకు ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జెసి అభిషేక్ గౌడ, పశ్చిమ జెసి టి.రాహుల్ కుమార్‌రెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి బి.విజయ, ఏలూరు డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజినీర్ శేషు బాబు, ఎస్ఇ దేవప్రకాష్, ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్, పంచాయతీరాజ్ ఎఇ రమేష్, డిపిఒ కె.అనురాధ పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అసైన్డ్ భూముల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, కార్పొరేట్ సంస్థలకు 99 సంవత్సరాల విలేజ్ పేరుతో కట్టబెట్టడం దుర్మార్గమని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరపున పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గడిచిన ఏడు దశాబ్దాలుగా రాష్ట్రంలో వామపక్షాలు, ప్రజాసంఘాల ఉద్యమాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు 33 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేసిందని, ఇందులో సుమారు 13 లక్షల ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు ప్రభుత్వాలే తెలియచేశాయని తెలిపారు. ఈ 13 లక్షల ఎకరాల ఆక్రమణ భూముల్లో సుమారు 7 లక్షల ఎకరాల వరకూ గత ప్రభుత్వంలో అనర్హులు చట్టబద్ధం చేసుకున్నారని తెలిపారు. ఈ భూములన్నీ స్వాధీనం చేసుకొని పేదలకు తిరిగి ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినా అది నీటిమీద రాతలాగే మిగిలిపోయాయని విమర్శించారు. ఇప్పుడు ఆ భూములను ఆక్రమణదారులకే కట్టబెట్టడానికి అసైన్ చట్టాన్ని సవరించి 99 సంవత్సరాలు లీజుకు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం తాను ఇచ్చిన హామీని తుంగలో తొక్కి పూనుకుందని విమర్శించారు. ఎన్నికల ముందు అధికారం కోసం అబద్ధపు వాగ్దానాలు చేసి తీరా గెలిచిన తర్వాత పేదల పక్షాన కాకుండా ఆక్రమణదారుల పక్షాన ఉండి భూములను వారికి ధారాదత్తం చేయడం అన్యాయమని విమర్శించారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

పేదల భూములు అభివృద్ధి పేరుతో సేకరించడం దుర్మార్గం

శ్మశానవాటికలు నిర్మించాలని సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - పోలవరం

పేదలు, దళిత గిరిజనులు తాతలకాలం నుంచి సాగు చేస్తున్న ఎసైన్డ్ భూములు రాష్ట్ర కూటమి ప్రభుత్వం 99 సంవత్సరాల పేరుతో లీజుకు ఇవ్వడం దుర్మార్గపు చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విమర్శించారు. మండలంలోని వింజరం గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు తామా బాలరాజు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. తొలుత ఉమ్మడి జిల్లా పూర్వ కార్యదర్శి చింతకాయల బాబూరావు మృతికి సంతాపం తెలుపుతూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎ.రవి మాట్లాడుతూ స్వతంత్ర్యం వచ్చి 78 ఏళ్ల గడిచినా గిరిజన గ్రామాలకు శ్మశానవాటిక స్థలాలు లేకపోవడం విచారకరమన్నారు. మండలంలోని కొమ్ముగూడెం, వెంకటరెడ్డిగూడెం, వింజరం గ్రామాల్లో శ్మశానవాటికకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి రానున్న కాలంలో కృషి చేయాలని పార్టీ నిర్ణయించిందని తెలిపారు. వెంకటరెడ్డిగూడెం గ్రామంలో అంగన్వాడీ భవనం పై కప్పు పూర్తిగా ధ్వంసమైందని, వెంటనే కొత్త భవనం నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వింజరం గ్రామంలో పాత డ్రెయినేజీలు దెబ్బ తిన్నాయని, సీసీ రోడ్లు, పాఠశాల భవనం దయనీయ స్థితిలో ఉన్నాయని చెప్పారు. శ్మశానవాటిక లేకపోవడంతో మృతదేహాలను చెరువుల వద్ద దహనం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ పునరావాస కాలనీల్లో కనీస సదుపాయాలు కల్పించడంలో పాలకులు విఫలమ య్యారన్నారు. చాలా గ్రామాల్లో రేషన్ డిపో, మంచినీటి ట్యాంకులు శిథిలావస్థలో ఉన్నాయని, కొత్తవి నిర్మించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో వీధి లైట్లు, డ్రెయినేజీ సమస్య లతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి సిపిఎం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్, నాయకులు బొరగం భూచంద్రరావు, సముద్రాల సాయికృష్ణ, మడివి చలపతిరావు, టి.శాంతి, గోకూరి పాండవులు, పి.కుమారి, కె.పోసిరత్నం పాల్గొన్నారు.

హాస్టళ్లలో ఫుడ్ కమిషన్ సభ్యులు తనిఖీలు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

బుట్టాయగూడెంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇ.లక్ష్మిరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన బృందంతో కలిసి బూసరాజుపల్లి ఎపి బాలికల గురుకుల పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల వసతి గృహం, జిల్లా పరిషత్ ప్లస్ టూ కళాశాల, అంగన్వాడీ కేంద్రాలను పర్యటించిన ఎపి ఫుడ్ కమిషన్ మెంబర్ ఇ.లక్ష్మిరెడ్డి వసతి గృహాల్లో స్టాక్ రూమ్, కూరగాయలు, వంటశాల, భోజనశాలను పరిశీలించి ఫోర్టుఫైడ్ రైస్ ప్రాముఖ్యతను వాటిని ఏవిధంగా వినియోగిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో స్టాక్ రిజిస్టర్లు, గర్భిణులకు అందించే స్టాక్‌ను కోడిగుడ్లు బరువు వ్యత్యాసాలను స్వయంగా పరిశీలించారు. జూనియర్ కళాశాల విద్యార్థినులను భోజనాలు ఏ విధంగా ఉంటున్నాయో స్వయంగా తిని అడిగి తెలుసుకున్నారు. గురుకుల బాలికల వసతి గృహంలో ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి నివేదిస్తానని, బుట్టాయగూడెం జూనియర్ కళాశాల బాలికల వసతి గృహంలో డైనింగ్ హాల్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లక్ష్మిరెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో ఐటిడిఎ డిడి పి.జగన్నాథరావు, బుట్టాయగూడెం ఎటిడబ్ల్యూ జి.జనార్ధన్‌రావు, జీలుగుమిల్లి ఎటిడబ్ల్యూఒ శ్రీవిద్య, ఎంఇఒ బాబూరావు, నరేంద్ర రాయ్, సిడిపిఒ యువి.పద్మ పాల్గొన్నారు.

హాస్టల్లో వంటను పరిశీలిస్తున్న లక్ష్మీరెడ్డి

మొక్కలను నరికినవారిపై చర్యలు తీసుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీవరత్నం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మామిడి, జీడి, జామాయిల్ మొక్కలను అక్రమంగా నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.జీవరత్నం రెవెన్యూ అధికారులను, పోలీసులను డిమాండ్ చేశారు. మైసన్నగూడెం గ్రామంలోని సర్వే నెంబర్ 120/2లో మామిడి మొక్కలను అక్రమంగా నరికారని తెలిసిన వెంటనే ఆయన గురువారం ఆ భూమిలో పర్యటించారు. అక్రమంగా నరికేసిన 126 మొక్కలను జీడి, జామాయిల్ మొక్కలను చూసి వాపోయారు. అనంతరం బాధితులతో కలిసి ఎం.జీవరత్నం మాట్లాడుతూ గ్రామంలోని 120/2 సర్వే నెంబర్‌లో నాలుగు ఎకరాల భూమిని గత పదేళ్లుగా పిల్లి పోతురాజు, పిల్లి పోతురాజు, పులపాకుల వీర్రాజు, పిల్లి వెంకట, జి.సూర్య అనేవారు సాగు చేసుకుంటూ మామిడి, జీడి మొక్కలను ఇటీవల వర్షాలకు జామాయిల్ మొక్కలను పెట్టుకుని పెంచుతున్నారని, ఆ భూమికి సంబంధించి గతం నుంచి అధికారులకు దరఖాస్తులు పెట్టుకున్నారని చెప్పారు. భూమికి పట్టాలు ఇవ్వాలని, న్యాయం చేయాలని హైకోర్టును ఆశ్రయించగా సానుకూల తీర్పు వచ్చిందని, రెవెన్యూ అధికారులు ఎంక్వయిరీ చేసి పట్టాలు ఇచ్చి పేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోర్టు సూచించిందని చెప్పారు. గత రెండేళ్ల నుంచి గ్రామంలో ఉన్న జి.అశోక్‌కృష్ణ, చీమల మురళి, కొందరు వ్యక్తులు ఈ భూమిలో ఉన్న మొక్కలను తొలగించడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో ఒకసారి కొన్ని మొక్కలు నరికి వేయగా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. మళ్లీ ఈ నెల 12వ తేదీ రాత్రి సమయంలో భూమిలో అక్రమంగా ప్రవేశించి ఆరేళ్ల నుంచి పెంచుకున్న మొక్కలను కత్తితో నరికారని, తక్షణమే పోలీసు వారు కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుని రెవెన్యూ చట్టం ప్రకారం నష్టపరిహారం రూ.నాలుగు లక్షలు ఇప్పించాలని కోరారు. రానున్న కాలంలో భూమికి, మామిడి, జీడి మామిడి, జామాయిల్ మొక్కల పంటకు రక్షణ కల్పించాలని, మొక్కలను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాధితులకు నష్టపరిహారం ఇప్పించి న్యాయం జరిగేంతవరకు పెద్ద ఎత్తున ధర్నా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు పులపాకుల వీర్రాజు, పిల్లి పోతురాజు, గుద్దాటి సూర్యకిరణ్, పిల్లి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు జీవరత్నం

మున్సిపల్ కార్మికులకు టార్గెట్లు సరికాదు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు నగర కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ వర్కర్లను ప్రతి రోజూ 50 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించాలని టార్గెట్లు నిర్ణయించి వర్కర్లపై ఒత్తిడి చేసే విధానాన్ని నిలుపుదల చేయాలని సిఐటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జాన్‌బాబు, సిఐటియు నగర కార్యదర్శి ఎం.ఇస్సాక్ కోరారు. గురువారం నగర కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసి సిఐటియు ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో మున్సిపల్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్మికులకు ప్రతి రోజూ టార్గెట్ ఇవ్వడం వల్ల ఇన్‌స్పెక్టర్ల ఒత్తిడి కార్మికులపై పెరిగిందని చెప్పారు. కార్పొరేషన్ ప్లాస్టిక్ వ్యర్థాలను ఆదాయ వనరుగా చూడడం సరికాదన్నారు. కమిషనర్ మాట్లాడుతూ తడి, పొడి చెత్త వేరు చేయడం కోసం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కార్మికులకు చెత్తను సపరేట్ చేసి సేకరించాలని చెప్పామన్నారు. కార్మికులకు ఎట్టి పరిస్థితుల్లోనూ టార్గెట్లు నిర్ణయించి పనిచేయించబోమన్నారు. తడి, పొడి చెత్త వేరు చేయాలనే ఆదేశాల్లో భాగంగానే కార్మికుల చేత పని చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె.గోపీ, పంపన రవికుమార్ పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

విద్యార్థులపై పశువుల దాడి

నలుగురికి గాయాలు

పరామర్శించిన ఎంఎల్ఎ ధర్మరాజు

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలు హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు కొందరు తాము బస చేస్తున్న వసతి గృహానికి వస్తున్న నేపథ్యంలో పశువుల దాడికి గురయ్యారు. ఈ సంఘటన గురువారం సాయంత్రం ఐదు గంటల సమయంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం.. హై స్కూల్ వదిలిన తర్వాత ఎస్‌సి బాలికల, బిసి బాలుర గృహాలకు చెందిన విద్యార్థులు వరుస క్రమంలో ఒకరి వెనుక ఒకరు రోడ్డుకు పక్కగా నడుచుకుంటూ తమ వసతి గృహాలకు తిరిగి వస్తున్నారు. ఇదే సమయంలో ఆ దారిన వస్తున్న కొన్ని పశువులు విద్యార్థులపై దాడి చేశాయి. కంగారులో అదుపుతప్పిన ఒక మోటార్ సైకిల్ కూడా విద్యార్థులను ఢీకొన్నట్టు తెలియవచ్చింది. ఈ సంఘటనలో గాయపడిన నలుగురు విద్యార్థులను చికిత్స కోసం భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు హుటాహుటిన ఏలూరు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు. గాయపడిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వారిని పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను కోరారు. బాధిత విద్యార్థులను ఆదుకునేందుకు భీమడోలు ఎంఇఒ భాస్కర్‌కుమార్ వైద్యశాలకు చేరుకున్నారు. జిల్లా విద్యాధికారి దీనికోసం రానున్నట్లు తెలిపారు.

విద్యార్థిని పరామర్శిస్తున్న ఎంఎల్ఎ ధర్మరాజు

డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు

ప్రజాశక్తి - కలిదిండి

మండలంలోని సానారుద్రవరం ఆర్‌సిఎం చర్చి నుండి సాయిబాబా ఆలయం వరకు డ్రెయినేజీ నిర్మించాలని కొన్నిరోజుల క్రితం సిపిఎం ఆద్వర్యంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. దీంతో ఎట్టకేలకు అధికారులు స్పందించి పనులు ప్రారంభించినట్లు కలిదిండి ముదినేపల్లి మండలాల ప్రాంతీయ కమిటీ సభ్యులు జక్కుల మహేష్ తెలిపారు. తొలుత ప్రమాదభరితంగా రోడ్డుపై పేరుకు పోయిన మట్టి తొలగింపు ప్రక్రియ పూర్తైన తర్వాత డ్రెయినేజీ నిర్మిస్తామని అధికారులు తెలిపారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హాస్టల్స్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న మేఘలాదేవి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మండలంలోని పరింపూడి గ్రామంలో ఉన్న వెనుకబడిన తరగతుల బాలిక వసతి గృహం దయనీయ స్థితిలో ఉందని, దీనిపై ప్రభుత్వ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజర్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి అన్నారు. గురువారం ఆమె వసతి గృహాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థినులు ఉంటున్న వసతి గృహంలో తాగు నీరు, మరుగుదొడ్లు, గోడలు, కాంపౌండ్ వాల్ వంటి మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోడలు బీటలు వారాయని, గేటు పడిపోయిందని, మరుగుదొడ్లు తక్షణమే ఉన్నాయని దీంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె చెప్పారు. కనీసం వసతి గృహానికి రంగులు వేయకపోవడం, భవనం శిథిలావస్థలో ఉండడం విచారకరమన్నారు. వసతి గృహల్లో ఉన్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె కోరారు.

ఊటుకూరులో 'చెత్త వద్దు చెట్టు ముద్దు'

మొక్కలు నాటుతున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - ముదినేపల్లి

స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో చెత్త చెదారాలు ఉన్న ప్రాంతంలో చెత్తను తొలగించి ఆ ప్రాంతంలో మొక్కను నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ముదినేపల్లి డిప్యూటీ ఎంపిడిఒ బి.అశోక్ తెలిపారు. ఊటుకూరు గ్రామంలో గురువారం చెత్త వద్దు చెట్టు ముద్దు కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల ఒకటి నుంచి 15వ తేదీ వరకు చెత్త వద్దు చెట్టు ముద్దు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 12 గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నామని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, చెత్త తొలగింపు, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన వంటివి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాలక్ష్మి వరలక్ష్మి, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి ఎం.పవన్‌కుమార్, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని ఎంపిపి గంజిమాల రామారావు తెలిపారు. కొయ్యలగూడెం గ్రామంలోని బేకు తోట ప్రాంతంలో రూ.నాలుగు లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణానికి మండల పరిషత్ నిధులను కేటాయించినట్లు ఎంపిపి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల సౌకర్యం కోసం మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి - కైకలూరు

కైకలూరు టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బ్యాంకు సిబ్బందికి, ప్రజలకు సైబర్ నేరాలపై గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కైకలూరు టౌన్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐ ఆర్.శ్రీనివాస్, సిబ్బంది కలిసి కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ బ్యాంకుల్లో పనిచేసే సిబ్బందికి అవగాహన కల్పించారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంపై ఆధారపడిన వారు ఎదుర్కొంటున్న ప్రధాన సైబర్ మోసాల గురించి వివరించారు. ఎటువంటి సైబర్ మోసానికి గురైనా వెంటనే 1930 నెంబరుకు కాల్ చేయాలని లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

సిపిఆర్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

సిపిఆర్ విధానాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని ప్రముఖ గుండె వైద్య నిపుణులు కొల్లూరి లక్ష్మణ్ తెలిపారు. మండలంలోని గవరవరం గ్రామంలో ఉన్న సాయిరాకేష్ విద్యాసంస్థల ఆవరణలో గురువారం రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాదేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో మనిషికి గుండెపోటు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఎవరికైనా అనుకోకుండా గుండె ఆగిపోతే ఎవరైనా సరే సిపిఆర్ చేయవచ్చని, సిపిఆర్ చేయడం వల్ల గుండె మళ్లీ పని చేస్తుందని చెప్పారు. సిపిఆర్ పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

సమస్య పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి - కామవరపుకోట

మండలంలోని తడికలపూడి గ్రామం వద్ద ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం వెళ్లే రోడ్డుపై నుంచి వెళ్లే వాహనాల వల్ల దుమ్ముతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగొయ్యి కాలనీ వద్ద ఉన్న ఇళ్లల్లోకి దుమ్ము వెళ్తుండగా ఆ ఇళ్లల్లో ఉండేవారు ఇబ్బందులు పడుతూ ఊపిరాడక అనారోగ్యానికి గురవుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఈ క్రమంలో గ్రామస్తులు గురువారం రోడ్డుపై నిలిచి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంబంధిత అధికారులు, ఎంఎల్ఎ స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - ముదినేపల్లి

వరి కోతల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖాధికారి బి.వేణుమాధవ్ అన్నారు. మండలంలోని కొరగుంటపాలెం గ్రామంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు కోతలు కోయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు.

'అభివృద్ధి ప్రణాళికల్లో గేమ్ చేంజర్ విజన్ - 2047'

ప్రజాశక్తి - దెందులూరు

అభివృద్ధి ప్రణాళికల్లో గేమ్ చేంజర్ విజన్ - 2047 ప్రాజెక్ట్ అని దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం విజన్-2047 ప్రాజెక్టులో భాగంగా సంబంధిత సిబ్బందితో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా విజన్ 2047 కార్యక్రమాల రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన నూతన ల్యాప్‌టాప్ పరికరాలను సిబ్బందికి ఎంఎల్ఎ అందించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.

సూరేపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - ముసునూరు

ఉచిత వైద్య శిబిరం ద్వారా వైద్యం అందించడంలో ఎంతో మంచి మనస్తత్వం ఉందని టిడిపి సీనియర్ నాయకులు మల్లినాల తెలిపారు. మండల పరిధిలోని సూరేపల్లిలో ప్రసాద్ రోజ్, కమ్యూనిటీ, హెల్త్ కేర్ ఛారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం ఎంపిడిఒ పిల్లి ఏసుబాబుచే ప్రారంభించారు. వైద్యులు రాజేష్, రచనశ్రీ వైద్య పరీక్షలు ఉచితంగా చేయడంతో పాటు అందుబాటులో అన్ని రకాల ఆరోగ్య సూచనలు, సలహాలు, వైద్యం అందించడానికి ఈ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

ఎన్ఎంఎంఎస్ మెటీరియల్స్ పంపిణీ

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని గురజ జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు గురువారం పూర్వ విద్యార్థులు ఎం.నాగరాజుకుమార్, ఎ.నాగమల్లేశ్వరావు ఎన్ఎంఎంఎస్ పరీక్ష మెటీరియల్స్ పంపిణీ చేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 20 మంది విద్యార్థులకు పరీక్ష మెటీరియల్స్ పంపిణీ చేశారు. గత రెండేళ్లుగా పరీక్ష మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. గురజ పాఠశాల నుంచి ఎక్కువ మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఎంపిక కావాలనే ఉద్దేశంతో మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జె.సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజా పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత

జంగారెడ్డిగూడెం ఎస్ఐ వీరప్రసాద్

చిట్ చాట్

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని జంగారెడ్డిగూడెం ఎస్ఐ ఎన్.వీరప్రసాద్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో కాసేపు ముచ్చటించారు.

ప్రశ్న : జంగారెడ్డిగూడంలో బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీ ప్రాధాన్యతలేమిటి?

ఎస్ఐ : ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పడం, నేరాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం మొదటి కర్తవ్యం. ప్రజలు భయపడకుండా పోలీసులను సంప్రదించేలా నమ్మకం పెంచుతాం.

ప్రశ్న : ప్రస్తుతం జంగారెడ్డిగూడెం పట్టణం, మండల పరిధిలో శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉంది?

ఎస్ఐ : పట్టణంలో, గ్రామాల్లో ఎక్కడా పెద్దగా సమస్యలు లేవు. పోలీస్ సిబ్బంది రోజూ పర్యవేక్షణ చేస్తూ నేరాలపై నిఘా కొనసాగిస్తున్నారు. పండుగలు, రాజకీయ సభలు, సామాజిక కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు అదనపు సిబ్బందిని నియమించి భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రశ్న : నేరాల నియంత్రణలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

ఎస్ఐ : సీసీ కెమెరాల ద్వారా పట్టణం మొత్తాన్ని పర్యవేక్షిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ముఖ్యమైన జంక్షన్ల వద్ద కెమెరాలు ఏర్పాటు చేశాం. గంజాయి, మద్యం, జూదం, గేమింగ్ వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దళాలు కట్టడి చర్యలు చేపడుతున్నాయి. జంగారెడ్డిగూడెంలో ఉన్న రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘ ఉంచాం. ఎవరైనా నేరాలకు పాల్పడితే వెంటనే వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరుస్తున్నాం.

ప్రశ్న : మహిళా భద్రత, విద్యార్థుల భద్రతపై మీరు తీసుకుంటున్న చర్యలేమిటి?

ఎస్ఐ : స్కూళ్లు, కాలేజీల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. డయల్ 112 ద్వారా ఎప్పుడైనా సహాయం అందుబాటులో ఉంటుంది. ఏ సమస్య వచ్చినా భయపడకుండా 9440796628 నెంబర్‌ను సంప్రదించవచ్చు.

ప్రశ్న : పట్టణం, గ్రామాల్లో ప్రజల సహకారం ఎలా ఉంది?

ఎస్ఐ : చాలా బాగుంది. పట్టణ ప్రజలు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో చురుకుగా పాల్గొంటున్నారు. ప్రజల సహకారం వల్లే శాంతి భద్రతలు నిలుస్తున్నాయి.

ప్రశ్న: ప్రజలకు మీ సందేశం ఏమిటి?

ఎస్ఐ : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారికి ఇప్పుడు జైలు శిక్షలు కూడా కోర్టు విధిస్తుంది. మద్యం తాగి వాహనాలు నడపొద్దు. నేరాలకు పాల్పడి మీ జీవితాన్ని నాశనం చేసుకోవద్దు.

రహదారి నిర్మించాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మరణించిన వారికి దహన సంస్కారాలు చేసుకునేందుకు పోతిరెడ్డిపల్లి గ్రామంలోని దళితుల శ్మశానవాటికకు వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్, మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్ కోరారు. ఈ మేరకు గురువారం ఏలూరులోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ వెట్రిసెల్వికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ శ్మశానవాటికకు వెళ్లేందుకు రైతులకు భూమి పరిహారం చెల్లించి రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ శ్మశాన వాటిక రహదారి ఏర్పాటు విషయంలో తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నూజివీడు ఆర్‌డిఒను ఆదేశిస్తామన్నారు.

సిఆర్.రెడ్డిలో నేడు, రేపు జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

సిఆర్ రెడ్డి ఫార్మసిటికల్స్ కళాశాల ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఫార్మసీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు సర్ సిఆర్.రెడ్డి ఫార్మసిటికల్స్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ఈ నెల 14, 15 తేదీల్లో కళాశాల ప్రాంగణంలో ఫార్మసీ రంగంలో కృత్రిమ మేధస్సు అనే థీమ్‌తో జరుగనుందని కళాశాల కరస్పాండెంట్ సిహెచ్.విశ్వనాధ రావు, ప్రిన్సిపల్ నరేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో జరిగిన పత్రికా సమావేశంలో వారు మాటాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 15 కళాశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొననున్నారని తెలిపారు. ఫార్మసీ రంగంలో కృత్రిమ మేధస్సు వినియోగం, భవిష్యత్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి - ముసునూరు

మండల పరిధిలోని రమణక్కపేట అంగన్వాడీ కేంద్రాన్ని సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిడిపిఒ పి.విజయకుమారి గురువారం సందర్శించారు. గ్రామంలో పలువురిని కలిసి విచారణ చేశారు. పౌష్టికాహారం అందరికీ అందడం లేదని, విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, అన్నిటిని పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. ఉన్నతాధికారులకు నివేదికలు పంపి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - దెందులూరు

దెందులూరు నియోజకవర్గంలో పలు అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి అండగా నిలుస్తూ సిఎం సహాయ నిధి నుంచి దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ చొరవతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు గురువారం వారి ఇంటి వద్దకు వెళ్లి అందించారు. దెందులూరు గ్రామానికి చెందిన రామశెట్టి సతీష్‌కు రూ.40,800, కాటంరెడ్డి సుబ్రహ్మణ్యానికి రూ.15 వేల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంఎల్ఎ బాధితుల ఇంటి వద్దకు వెళ్లి అందించారు.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి - భీమడోలు

మత్స్యకారుల అభ్యున్నతికి, మత్స్య సహకార సంఘాల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన- ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ పథకం కింద భీమడోలు మండలానికి చెందిన నాలుగు మహిళా మత్స్యకార సంఘాలకు యాజమాన్య ఖర్చుల కింద ఒక్కొక్క సంఘానికి రూ.2.54 లక్షల వంతున తొలి విడతగా రూ.10.16 లక్షలు మంజూరయ్యాయి. జిల్లా పరిధిలో 194 మత్స్య సహకార సంఘాలు ఉండగా తొలివిడతగా భీమడోలు మండలంలో గల నాలుగు మహిళా మత్స్యకార సంఘాలకు సదరు మొత్తాలు మంజురయ్యాయి. మత్స్య సహకార సంఘాలు చేపట్టిన వ్యాపారాలు, సంఘాల అభివృద్ధి ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని రెండో విడత నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. ఈ విషయమై ఉంగుటూరు ఎంఎల్ఎ పి.ధర్మరాజు చేసిన కృషిని పలువురు అభినందించారు. ఈ మేరకు మంజూరైన మొత్తాలను చెక్కుల రూపంలో ఎంఎల్ఎ ఉంగుటూరులోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందించారని భీమడోలు మత్స్య అభివృద్ధి శాఖాధికారి భవాని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మత్స్య సంఘాల ఉన్నతికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభివృద్ధి శాఖాధికారి భవాని మాట్లాడుతూ మండల పరిధిలోని ఆగడాలలంకకు చెందిన రెండు, చెట్టున్నపాడు గ్రామానికి చెందిన ఒకటి, పూళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఒక సంఘానికి పథకం లబ్ధి అందిందన్నారు. త్వరలోనే అర్హత ప్రాతిపదికన ఇతర సంఘాలకు పథకాన్ని వర్తింప చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండుగొలను సొసైటీ అధ్యక్షులు సిరిబత్తిన కొండబాబు, కూటమి నాయకులు కరణం పెద్దిరాజు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - దెందులూరు

పెదపాడు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆహ్వాన పత్రికలు, వాల్‌పోస్టర్లు పెదపాడు తహశీల్దార్ ఎ.కృష్ణజ్యోతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 14 తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో పాలుపంచుకోవాలని, ప్రతిఒక్కరూ గ్రంథాలయ సభ్యత్వాన్ని తీసుకోవాలని చెప్పారు. గ్రంథాలయ అధికారి దుగ్గపోగు జాన్ బాబు మాట్లాడారు.

ద్వారకాతిరుమల :ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి ఎన్‌సిహెచ్.రామకృష్ణ తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ద్వారాకతిరుమల గ్రామంలోని అన్ని స్కూల్స్ విద్యార్థులకు క్యారమ్స్, చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్, డిబేట్, పోటీలు నిర్వహించి విజేతలకు చివరి రోజు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

ముదినేపల్లి :గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులకు ఆటలు పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, ముగ్గులు, తదితర పోటీలు నిర్వహించనున్నట్లు ముదినేపల్లి, గురజ శాఖ గ్రంథాలయ అధికారిణులు ఎం.శ్రీదేవి, జి.ఝాన్సీ తెలిపారు. విజేతలకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టి.నరసాపురం :మండలంలో నేటి నుంచి నిర్వహించనున్న 58వ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని గ్రంథాలయ పాలకులు ఆర్.కిషోర్ తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలలకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కలిదిండి :నేటి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు స్థానిక శాఖా గ్రంథాలయాధికారి జె.రమేష్‌బాబు తెలిపారు విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

'ఆది కర్మయోగి' గిరిజన తండాలకు వరం

నూజివీడు టౌన్ :ఆది కర్మయోగి పథకం గిరిజన తండాలకు గొప్ప వరం వంటిదని ఎంపిడిఒ చెన్న రాఘవేంద్రనాథ్, తహశీల్దార్ బద్రునాయక్, టిడిపి మండలాధ్యక్షులు యనమదల శ్రీనివాసరావు (వాసు), సీనియర్ నేత ముసునూరు రాజా, ఎంపిపి ఆరేపల్లి శిరీష అన్నారు. మండలంలోని లైన్ తండా గ్రామంలో గురువారం ఆది కర్మయోగి పథకంపై అవగాహన, పథకం అమలుకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో గిరిజన తండాలో వేగంగా అభివృద్ధి చెందేందుకు ఆది కర్మయోగి పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకంలో ప్రధానంగా ఇంటింటికి తాగునీటి సౌకర్యం, రోడ్లు, డ్రెయిన్లు, ఆసుపత్రుల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, ప్రతి గిరిజన గృహం నుంచి పారిశ్రామికవేత్తలను తయారు చేయడం ప్రధాన లక్ష్యంగా వివరించారు.

సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలి

ఏలూరు అర్బన్ : ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర నేతలు పిలుపునిచ్చారు. బుధవారం ఏలూరు స్ఫూర్తి భవనంలో జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్య క్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎఐటి యుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య, ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు, ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను ఎత్తివేస్తు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందని విమర్శిం చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు కె.కృష్ణమా చార్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఎఐటియుసి జిల్లా విస్తృత సమావేశాల సందర్భం గా ఎఐటియుసి జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శు లుగా తొర్లపాటి బాబు, ఆర్.శ్రీనివాస్ డాంగేలను ఎన్నుకున్నారు.

D.N.R. COLLEGE OF EDUCATION
(Approved by NCTE, New Delhi & Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram)
D.N.R. COLLEGE ASSOCIATION, Balusumudi, BHIMAVARAM - 534 202
W.G.Dt., (A.P.) Ph : 08816-223319 / 92486 61329, 99596 82569

B.Ed. Course ADMISSION NOTIFICATION UNDER Category - "A" (Spot Admission) and Category "B" (Management Quota) Seats for the Academic year 2025-2026.
Applications are invited in to B.Ed. Courses under Category "B" (Management Quota) seats and Category. "A" (Spot Admission) Seats are available in our College for the academic year 2025-2026.
College Status : Non-Minority
Intake : 50
COLLEGE VACANCY POSITION :
Category A left over seats (spot) : 12 + 04 (EWS)
Category B seats (Management) : 12
Eligibility : Aggregate percentage of marks in Degree of P.G. is 50% for O.C., 40% for reserved categories with or without Ed.Cet-2025. Interested candidates can apply on before 15-11-2025.
Photo Copies : SSC, Inter, Degree or P.G. Marks Lists & P.C. or O.Ds, Study Certificates (6th to Degree) and Caste Certificate, should be submitted to the college office in person between 10.00 A.M. to 4.00 P.M. on before 15-11-2025.
* Hostel facility is also available for Men and Women
Dr. J. Shakila, Principal
G. Satyanarayana Raju(Babu), Secretary & Correspondent

G.T.P. COLLEGE OF EDUCATION FOR WOMEN
(Approved by NCTE & Affiliated to Adikavi Nannaya University)
Dirusumarru Road, BHIMAVARAM - 534 201, W.G. Dt., (A.P.)
Phone No. : 08816-233455 Website: www.gtpcollege.org
ADMISSION INTO B.Ed. SPOT & "B" CATEGOORY SEATS
Applications are invited from the eligible candidates for B.Ed course Under Management Quota & Spot admission for the Academic year 2025-2026.
College Status : Non Minority
Intake : 50
COLLEGE VACANCY POSITION :
Spot Left Over Seats : 17 + 5 (EWS)
Category B Seats Under Management Quota : 12
Eligibility : Bachelor Degree or P.G with 50% Marks for OC, and 40% for BC, SC,ST with or without Ed.Cet-2025.
Photo Copies : SSC, Intermediate Marks, Degree or P.G Marks Lists.O.Ds, Study Certificates(10th to Degree) and Caste Certificate, TC should be submitted to the college office by Personally between 10.00 A.M. to 4.00 P.M. on or before 15-11-2025.
Cell : 98482 33933, 98483 81071
MENTEY RAM MANOHAR, B.E., Secretary & Correspondent

UMA EDUCATIONAL & TECHNICAL SOCIETY
B.ED.SE (HEARING IMPAIRMENT), ELURU
(Recognized by RCI, New Delhi, Affiliated by Adikavi Nannaya University)
Parivarthan Spl. School for the Hearing Impaired, Datta Ashram Road, Srinagar 2nd Lane, Sanivarapupeta, ELURU - 534 003.
Ph.No. 08812 - 222295, 94912 20349, 99486 00642
ADMISSION INTO B.ED.SE(HI) "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS
Applications are invited from the eligible candidates for B.Ed. Special Education (HI) Course under Management Quota & Spot Admission for the year 2025 - 26.
College Status : Non-Minority
Intake : 30
College Vacancy Position
Category A Left over Seats (Spot) : 6 + 2 (EWS)
Category B Management Quota : 7
Eligibility : Bachelor Degree or P.G with 50% Marks for OC, 40% Marks for BC, SC, ST with or without Ed.Cet - 2025.
Photo Copies : SSC, Intermediate Marks, Degree or PG Marks Lists, O.D.s, Study Certificates and Caste Certificates, TC should be submitted to the college office by Personally between 10.00 A.M. to 4.00 P.M. on or before 15-11-2025.
- S.P. Reddy, Executive Director and Correspondent

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam- 530020.
Goverment Of India

FORM No. I.T.C.P 29
(See rule 85 of the Second Schedule to Income-tax Act, 1961)
NOTICE TO LEGAL REPRESENTATIVES
R.P No. 329/2020 in O.A No. 821/2019
Between:
Union Bank of India (e-Andhra Bank), Gudivada Branch, Krishna District. ...Certificate Holder/Applicant
And
Mr. Abburi Krishna Murthy ....Certificate Debtor/Defendant
To,

(CD-2) Mrs. Abburi Nagamani, W/o Late Abburi Krishna Murthy, D.No. 1-51, Badarala Village, Lingapalem Mandal, Eluru District-534452.
(CD-3) Sri. Abburi Rambabu, S/o Late Abburi Krishna Murthy, D No. 1-51, Badarala Village, Lingapalem Mandal, Eluru District-534452.
(CD-5) Sri. Abburi Chandra Sekhara Rao, S/o. Late Abburi Krishna Murthy, D No. 1-51, Badarala Village, Lingapalem Mandal, Eluru District-534452.
(All CDRs 2, 3 & 5 are Legal Representatives of Deceased CDR-1 i.e Late Abburi Krishna Murthy)

Whereas a Recovery Certificate issued in O.A. No. 821/2019 by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam for Recovery of a sum of **Rs. 83,67,980/-** (Rupees eighty three lakhs sixty seven thousand nine hundred and eighty only) plus interest and other costs from the Certificate Debtors/ Defendants.

And whereas, the said Krishna Murthy (CDR-1) reported died
You are hereby given notice that steps will be taken under all or any of the provisions of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 read with the Second Schedule to the Income-tax, 1961 to recover the said amount from you together with the interest payable under sub-section (2) of section 220 of the Income-tax, 1961 and the costs, charges and expenses incurred in respect of warrants and other processes issued and all other proceedings taken for realizing the specified amount unless the amount of Rs. 83,67,980/- in respect of Recovery Certificate, together with interest thereon, costs, charges and expenses incurred so far is paid by you within 15 days from the date of service of this notice.
(Given under my hand and the seal of this Tribunal at Visakhapatnam on this day 01st November 2025)

(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

లింకు దస్తావేజు పోయనవి

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నా క్లైంట్ మిండ్యాల కొండయ్య గారి భార్య మిండ్యాల వెంకట రమణ గారు వెల్లమిల్లి గ్రామ కాపురస్తులు నా డాక్యుమెంట్ నెం.2543/2014రు గల దస్తావేజును పోగొట్టుకొనియున్నాను. సదరాస్తిని గృహ రుణం కొరకు ముత్తూట్ ఫిన్ కార్ప్ ఫైనాన్స్ కంపెని లిమిటెడ్ తాడేపల్లిగూడెం బ్రాంచ్ నందు రుణం తీసుకోనున్నారు. సదరాస్తికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ ఒరిజినల్ దస్తావేజు నెం.3950/2020రు ఈ రిజిస్టర్ కాబడిన లింకు డాక్యుమెంట్ 2543/2014రు ఈ డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం వెల్లమిల్లి గ్రామ ఇంటి దగ్గర నుండి తాడేపల్లిగూడెం వచ్చుచుండగా మార్గమధ్యలో పడిపోవడం జరిగినది. ముత్తూట్ ఫిన్ కార్ప్ ఫైనాన్స్ కంపెని లిమిటెడ్ తాడేపల్లిగూడెం బ్రాంచ్ నందు నా క్లైంట్ రుణంన్ని వినియోగించుకొంటున్నారు .ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయిన దృష్ట్యా ప్రత్యామ్నాయంగా విక్రయ దస్తావేజు నెం.3950/2020 రు న్నూ దీనికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ 2543/2014 ఒరిజినల్ లింకునూ సదరు బ్రాంచ్‌నకు అవసరమయిన అన్ని డాక్యుమెంట్స్‌తో పాటు డిపాజిట్ చేస్తున్నారు. కావున ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ కనుగొన్న లేదా దొరికిన వారు ఈ దిగువ ఇవ్వబడిన చిరునామాకు లేదా పైన తెలిపిన నా క్లైంట్ చిరునామాకు తిరిగి ఇవ్వగలరు. ఇంకనూ తెలియచేయునది ఏమనగా ఈ డాక్యుమెంట్ దొరికిన వారెవరైన వినియోగించిన యెడల చట్టవిరుద్ధమగును. మరియు వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును. కావున ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సం/- కంకట శ్రీనివాస్, అడ్వకేట్, తాడేపల్లిగూడెం
సెల్: 9989524989

ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తాడేపల్లిగూడెం వారి కోర్టులో
H.M.O.P.No.161/2025

బిట్వీన్ :
చింతలపూడి @మేడిది సుజాత ...పిటీషనర్
మరియు
చింతలపూడి జశ్వంత్ @ జశ్వంత్ కుమార్ ...రెస్పాండెంట్
టు :
చింతలపూడి జశ్వంత్ @ జశ్వంత్ కుమార్, S/o.సత్యనారాయణ, పురుషుడు, 32 సంIIలు, డోర్‌నెం.1-50, బిసి కాలనీ, ధర్మాజిగూడెం-534462, ధర్మాజిగూడెం మండలం, ఏలూరు జిల్లా.

పై నంబరు గల విడాకుల కేసులో పైన తెల్పిన గౌరవ కోర్టు వారు మీకు సమన్లు జారి చేసి మిమ్ముల్ని కోర్టుకు హాజరు కావాలని ఆదేశించినప్పటికీ సదరు సమన్లు మీకు తీసుకోనందు వలన పైన తెల్పిన గౌరవ కోర్టు వారు ప్రత్యామ్నాయంగా ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు సర్వీసు చేయమని ఆదేశించి యున్నారు. అందువలన మీకు తెలుపునది ఏమనగా, పై నెంబరు కలిగిన విడాకుల కేసు ది.21-11-2025వ తేదీకి వాయిదా అయివున్నది. ఆ దినమున అనగా ది.21-11-2025వ తేది ఉదయం గం.10.30 నిIIలకు పైన తెలిపిన గౌరవ కోర్టు వారి ముందు తప్పనిసరిగా మీరు గాని మీ తరుపు న్యాయవాది గాని హాజరు కావలెను. లేనియడల మీకు వ్యతిరేకంగా తీర్మానించెదరని యిందుమూలముగా మీకు తెలియపర్చడమైనది.

ధనుకొండ జానకిరామ వెంకటసాయి కుమార్
తాడేపల్లిగూడెం న్యాయవాది, తాడేపల్లిగూడెం.
ది.12-11-2025 సెల్: 8008502652.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION), TADEPALLIGUDEM,
I.P.No.11/2023

Between:
Chinta Nagaraju ...Petitioner
And
1. Gudapati Narsihamurthy @ Narasayya and others ...Respondents.
To,
4th Respondent:
Gangireddy Kiran Kumar, S/o Prem Kumar, Door No.4-26-4, Near Rocket Park, DS Cheruvu Center, Tadepalligudem, West Godavari District, TPG SCJ.
20th Respondent:
Mulagala Nata Raju, S/o Not known, Door No.2-32-14, Near school, Nalla Krishna Murthy colony, Tanuku, West Godavari District, TNK SCJ.

NOTICE

Please take notice in the above Debtor Insolvency Petition filed by the petitioner against the Respondents No.1 to No.32 and the Honourable court issued notices to the Respondents No.4 and No.20 for number of times, but you are avoiding to take notices in the above Debtor Insolvency Petition. So, the Honourable court ordered the notices by way of publication to you through the Prajasakthi Daily News paper. So, you are here by directed to appear before the Honourable court at 10-30 A.M on 18-11-2025 to which date the above I.P stands posted, either in person or through an advocate and to file your counters if any regarding the objections for passing the orders, If you are failed to appear before the Honourable court at 10-30 A.M on 18-11-2025 the I.P will be decided in your absence.

(By order of the court)

T.Murali Krishna,
Advocate for Petitioner,
Tadepalligudem.

వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.47/2024 in O.S.No.3/2012

Between:
అంబటి వీరవెంకట సత్యనారాయణ ...పిటీషనరు/డిక్రీ హోల్డర్
And
గోనిపాటి సుగుణరావు ...రెస్పాండెంటు/జడ్జిమెంట్ డెబ్టర్
To.
గోనిపాటి సుగుణరావు, తండ్రి క్రిష్ణ మూర్తి, వయస్సు 45 సంIIలు, పురుషుడు, వ్యాపారం, యలమంచిలి, యలమంచిలి మండలం.

పై నెంబరు వారంటు అమలు గ్రంథములో జడ్జిమెంట్ డేటర్ యొక్క ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని ది.**27.11.2025**వ తేదీన ఉ.గం.10.30 నిIIల లగాయితు పైన తెలిపిన కోర్టు నందు వేలం ద్వారా విక్రయించబడును. కావున కావలసినవారు వేలంలో పాల్గొని క్రియం పొందగలరు.

షెడ్యూలు

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్ట్రార్ పరిధిలో గల యలమంచిలి మండలం, యలమంచిలి గ్రామ పరిధిలో గల జిరాయితి పల్లం భూమి ఆర్.సి.నెం.360/14లో య.0-21 సెంట్లు భూమికి హద్దులు :
తూర్పు : గోనిపాటి క్రిష్ణమూర్తి గారి భూమి
పడమర : వడ్డీ రామమూర్తి వగైరాల భూమి
దక్షిణం: వడ్లపాటి వెంకటరావు గారి భూమి
ఉత్తరం: గోనిపాటి క్రిష్ణమూర్తి గారి భూమి
యావత్తు ఈజిమెంట్ హక్కులతో సహా..
డిక్రీ హోల్డర్ విలువ : Rs.1,19,700/-
అమినా విలువ : Rs.1,50,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

బీరా నరసింహమూర్తి
గొల్లమండల సత్యనారాయణ,
నరసాపురం న్యాయవాదులు, పాలకొల్లు,
తేది.12-11-2025 పశ్చిమ గోదావరి జిల్లా.